# 9

# విచార గీతము

## (4:13-22)

దేవుని ఆలయమున్న పట్టణమైన యెరూషలేము శిథిలాలగుండా నడుస్తూ, దాని నాశనమునకు హేతువేమో యిర్మీయా పలుకుతున్నాడు. విపత్తు బాధించినప్పుడు, మనతోపాటు నిందించడానికి ఎవరినో లేక దేనినో కనుగొనడానికి మనం ప్రయత్నిస్తాం. పాడైన దేనికైనా బాధ్యత వహించడానికి మనం వెనుకంజ వేస్తాం గనుక, నిజమైన కారణాలు తరచుగా అడుగునపడియున్న ఆత్మ వివేకపు మార్గాల్లో దాగి, మర్మంగా మిగిలిపోతాయి. దోషభరితమైన త్రోవలలోనికి మనలను ఎందుకు నడిపించుకోవాలి? వాస్తవంమీద నేరారోపణ చేసే వ్రేలును ఎందుకు చూపాలి? దానివలన వచ్చే మేలేముంది?

వారు శిథిలావస్థలోనికి ఎందుకు దిగిపోయారో యూదా యొక్కయు, యెరూషలేము యొక్కయు జనులు తెలిసికోవాలని దేవుడు కోరుకున్నాడు! జ్ఞాపకముంచుకొని పాఠం నేర్చుకోమని ఆయన యెరూషలేమును కోరాడు. వారు బాధింపబడుతున్నది ఎందుకో ఆ జనులకు తెలపాలని దేవుడు తన ప్రవక్తయైన యిర్మీయాను పంపాడు:

> దానిలో నీతిమంతుల రక్తమును ఓడ్చిన దాని ప్రవక్తల పాపములనుబట్టియు, దాని యాజకుల దోషమునుబట్టియు, జనులు వీధులలో అంధులవలె తిరుగులాడెదరు. వారు రక్తము అంటిన అపవిత్రులు, ఎవరును వారి వస్త్రములను ముట్టకూడదు. - పొమ్ము అపవిత్రుడా, పొమ్ము పొమ్ము ముట్టవద్దని జనులు వారితోననిరి. వారు పారిపోయి తిరుగులాడుచుండగా అన్యజనులైనవారు - ఇకను వారిక్కిడ కాపురముండకూడదని చెప్పుకొనిరి. యెహోవా సన్నిధిని వారిని చెదరగొట్టెను ఆయన ఇకమీదట వారిని లక్ష్యపెట్టడు. యాజకులయెడల జనులు గౌరవము చూపకపోయిరి పెద్దలమీద దయ చూపకపోయిరి. వ్యర్థ సహాయముకొరకు మేము కనిపెట్టుచుండగా మా కన్నులు క్షీణించుచున్నవి మేము కనిపెట్టుచు రక్షింపలేని జనముకొరకు ఎదురు చూచుచుంటిమి. రాజవీధులలో మేము నడువకుండునట్టు విరోధులు మా జాడలనుబట్టి వెంటాడుదురు. మా అంత్యదశ సమీపమాయెను, మా దినములు తీరిపోయినవి మా అంత్యదశ వచ్చేయున్నది. మమ్మును తరుమువారు ఆకాశమున ఎగురు పక్షిరాజులకన్న వడిగలవారు. పర్వతములమీద వారు మమ్మును తరుముదురు. అరణ్యమందు మాకొరకు పొంచియుందురు. మాకు నాసికారంధ్రముల ఊపిరివంటివాడు యెహోవా చేత అభిషేకము నొందినవాడు వారు త్రవ్విన గుంటలలో పట్టబడెను. - అతని నీడక్రిందను అన్యజనుల మధ్యను బ్రదికెదమని మేమనుకొన్నవాడు పట్టబడెను. ఊజు దేశములో నివసించు ఎదోము కుమారీ, సంతోషించుము ఉత్సహించుము. ఈ గిన్నెలోనిది త్రాగుట నీ పాలవును. నీవు దానిలోనిది త్రాగి మత్తిల్లి నిన్ను దిగంబరినిగా చేసికొందువు. సీయోను కుమారీ, నీ దోషశిక్ష సమాప్తమాయెను ఇకమీదట ఆయన మరెన్నడును నిన్ను చెరలోనికి కొనిపోడు. ఎదోము కుమారీ, నీ దోషమునకు ఆయన శిక్ష విధించును నీ పాపములను ఆయన వెల్లడిపరచును (4:13-22).

విజయానికి సంబంధించిన రాణువ నడక అని భ్రమించుతూ, సంవత్సరాలుగా తన ప్రజలు స్మశానానికి వెళ్లే విచారపు సంగీత బృందంతో నడుస్తున్న సంగతిని గ్రహించాలని దేవుడు తన ప్రజలను కోరాడు. వారు త్రోవ తప్పించబడ్డారు, ఆ సంగతి వారు ఎరుగవలసి ఉంది.

చేటుకు (సర్వనాశనమునకు) మార్గము నునుపుగా సిద్ధపరచబడినదై, "మంచిగా ఫీలయ్యే" సూచనలతోను, మార్గంలో ఆశ్చర్యాన్ని కలిగించే ప్రదర్శన సంబంధమైన కార్యములతోను కానవచ్చినట్టుంది. ఈ మార్గంలో పయనించడం విశ్రాంతి కాలంలో కన్పించియుండవచ్చు, కాని అది సర్వనాశనంలో అంతమౌతుంది. యెరూషలేము జనులు నడుస్తున్న త్రోవ సర్వనాశనానికి కొనిపోతుందని యిర్మీయా నలభై సంవత్సరాలుగా హెచ్చరిక చేస్తునే ఉన్నాడు. వారతని మాట నమ్మలేదు. ఎందుకంటే, వారి మార్గము వారి దృష్టికి సరియైనదిగా గోచరించింది. (సమయాలు) కాలాలు మంచిగా ఉన్నాయి. జనులు ఐశ్వర్యము లేక సమృద్ధిగలవారైయున్నారు. వారు అబ్రాహాము, యూదా, దావీదు సంతతివారైయున్నారు. వారు ఏర్పరచబడిన దేవుని ప్రజలైయున్నారు. ఏర్పరచబడిన తన ప్రజలకు దేవుడు ఏ కీడు జరుగనియ్యడు అనేది వారి ఆలోచన. పలుమార్లు (మాటి మాటికి) వారు భయంకరమైన పరిస్థితులలోనికి వచ్చారు. దేవుడు ప్రతిసారి వారిని విజయవంతంగా వెలుపలికి తోడుకొనివచ్చాడు. వారి జాతీయ విమోచనా గీతాలను వారు కంఠస్థం చేశారు. గతంచేత వారు ఆవరించబడినవారై, ప్రస్తుతపు పరిస్థితిని గూర్చి ఆలోచింపక, వారి మార్గం వారిని ఎక్కడికి నడిపిస్తుందో కూడ ఎరుగని మానసిక స్థితిలో నిలిచిపోయారు.

ఒక నూతన గీతాన్ని జ్ఞాపకముంచుకొనునట్లు యిర్మీయా ప్రజలకిచ్చాడు; యూదా ప్రజలకు ఏమి సంభవించిందో వివరించే అదొక విచార గీతం. సర్వనాశనమైన ఆ దేశాన్ని 4:13–22లో పద్య కావ్యంలో మూడు చరణాలుగా వర్ణించడమయ్యింది. అందులో ప్రధానాంశాలను ముందుగా చూద్దాం, తరువాత ఎక్కువ సన్నిహితంగా గమనించుదాం. వారి సర్వనాశనానికి కారణం, మొదటిగా, భక్తిహీనమైనవారి నాయకత్వం. రెండవది, విగ్రహారాధన దేశాలతో వారు చేసికొనిన అపరిశుద్ధమైన పొత్తు. మూడవది, దేవుని గూర్చియు, ఆయన కాపుదలను గూర్చియు కృతజ్ఞతలేని స్వభావం.

## భక్తిహీనమైన నాయకత్వం (4:13-16)

ప్రవక్తలు, యాజకులు యూదా సమాజానికి మతనాయకులై ఉన్నారు. ప్రవక్తలు దైవసందేశాన్ని ప్రకటించేవారు, యాజకులైతే దేవునికిని జనులకును మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు. దేవుని ప్రతినిధులుగా వారు ప్రజలయెదుట నిలిచే బాధ్యతగలవారై, వారు ఆత్మ సంబంధమైన నాయకులుగా ఉండాలి. తన ప్రజలలో ఏలాటి శీలం కావాలని దేవుడు కోరుతున్నాడో, దానికి ఈ నాయకులు మాదురులుగా నిలవాలి. వారు ప్రజలను దేవుని సన్నిధికి నడిపించవలసినవారు, అయినా వారే దేవుని సముఖములో లేనివారుగా ఉన్నారు (13ఎ వ.).

ఎక్కువ ఐశ్వర్యవంతులు, బహుగా కీర్తిగడించినవారు, గొప్ప అధికారం గలవారైన

ప్రజల మధ్య వారు ఉండగోరారు. అన్యజనుల లోకంతో ఎంతవరకు కలిసిపోవాలో (అంతవరకు కలిసిపోయి, వారివలె ఉండడానికి ప్రయత్నిస్తూ కూడ, ఏర్పరచబడిన దేవుని ప్రజలవలె (మెయిన్‌టెయిన్) ప్రదర్శించాలని వారు ఆశించారు. ఈ జీవితపు వైఖరిని జనులు ఇష్టపడ్డారు. దేవునికి నమ్మకంగా ఉంటున్నట్టు చెప్పుకొంటూ, విగ్రహసంబంధమైన నాగరికతలోని భోగాన్ని వారు అనుభవించగోరారు. ప్రజలు వినగోరినట్టే వారి (ప్రవక్తలు) నాయకులు "మంచిగా ఫీలయ్యే" ప్రసంగాలు చేశారు. వారి త్రోవ తప్పిన స్థితిని, వారి అవిశ్వాస్యతను అలక్ష్యం చేసి, పట్టించుకోకుండ, నీతిని వారు తిరిగి నిర్వచించారు. దేవుని చిత్తం చేస్తున్నట్టు చెప్పుకొంటూ, ధర్మశాస్త్రంలో "తప్పించుకునే మార్గాల"కొరకు వారు వెదికారు.

తన నామము కలిగియున్న పుస్తకం (రచన)లో అబద్ధ ప్రవచనాలను గూర్చియు, అపవిత్రమైన ఆచరణలను గూర్చియు యిర్మీయా ఎక్కువ సంగతులను వివరించాడు:

> ప్రవక్తలు అబద్ధప్రవచనములు పలికెదరు, యాజకులు వారి పక్షమున ఏలుబడి చేసెదరు, ఆలాగు జరుగుట నా ప్రజలకు ఇష్టము; దాని ఫలము నొందునప్పుడు మీరేమి చేయుదురు? (యిర్మీయా 5:31).

> అల్పులేమి ఘనులేమి వారందరు మోసము చేసి దోచుకొనువారు, ప్రవక్తలేమి యాజకులేమి అందరు వంచకులు. సమాధానములేని సమయమున - సమాధానము సమాధానమని చెప్పుచు, నా ప్రజలకున్న గాయమును పైపైన మాత్రమే బాగుచేయుదురు. వారు తాము హేయక్రియలు చేయుచున్నందున సిగ్గుపడవలసి వచ్చెను గాని వారు ఏమాత్రమును సిగ్గుపడరు; అవమానము నొందితిమని వారికి తోచనేలేదు గనుక పడిపోవువారితో వారు పడిపోవుదురు, నేను వారిని విమర్శించుకాలమున వారు తొట్రిల్లుదురని యెహోవా సెలవిచ్చుచున్నాడు (యిర్మీయా 6:13-15).

యిర్మీయావంటి - ఒక నీతిగల మనుష్యుడు - వారిని సవాలు చేయ లేచినట్టయితే, ఆలాటివాని ప్రాబల్యం ఆ సమాజంలో లేకుండ తుడుపుపెట్టడానికిని, దేశ ద్రోహియనియు, మత భేదమనియు, దేవదూషణ చేయుచున్నాడనియు వానిమీద నేరం మోపుతూ ఉంటారు. హెచ్చు స్థానాల్లో తమకున్న పలుకుబడి - అధికారము అనేవాటినిబట్టి, హత్యచేసియు తప్పించుకోగలుగుతున్నారు. కడకు తీర్పు వారిమీదికి వచ్చింది. వారు వీధులలో అంధులవలె తిరుగులాడుతున్నారు. దిగ్భ్రమచెంది, ఆశ్చర్యపడి గతిలేనివారైయున్నారు. అట్టి మనుష్యులను గూర్చి మాట్లాడుతూ, యెషయా యిలా అన్నాడు: "గోడ కొరకు గ్రుడ్డివారివలె తడవులాడుచున్నాము కన్నులు లేనివారివలె తడవులాడుచున్నాము. సంధ్య చీకటియందువలెనే మధ్యహ్న కాలమున కాలుజారి పడుచున్నాము. బాగుగా బ్రతుకుచున్న వారిలోనుండియు చచ్చినవారివలె ఉన్నాము" (యెషయా 59:10). ఆత్మసంబంధమైన తమ దిక్సూచిను పోగొట్టుకొని తడబడుతున్న ప్రజల స్థితిని గూర్చి యెషయా మాట్లాడుతున్నాడు. ఎటువైపు తిరుగాలో తెలియక, గురి లేకుండగనే వారు సంచారం చేశారు.

జనులను అన్యాయంగా చూడడానికి తోడు, నిష్కళంకుల రక్తంతో యూదా నాయకులు తమ వస్త్రాలను అపవిత్రపరచుకున్నారు (13బి, 14 వ.). దుఃఖ సహితమైన

వారి స్థితిలో, వారు కుష్ఠరోగి యొక్క కేకనైనా తీసికొన్నారు, లేదా వారికి కుష్ఠరోగముందని సమాజంలోని ప్రజలైనవారిని అసహ్యించుకొని నెట్టివేశారు (15 వ.). కుష్ఠరోగులు అపవిత్రులుగా భావించబడ్డారు ఎందుకంటె వారి పరిస్థితి అసహ్యంగా కన్పించేది. సమాజంలోని యితరులతో వారికి దేహ సంబంధమైన తాకుడు ఉండకూడదు. వారు సమాజానికి వెలుపల నివసించేవారు. ఇతర ప్రజల సమక్షంలో ఉన్నప్పుడు, ధర్మశాస్త్రాన్ని బట్టి (లేవీ. 13:45, 46), "అపవిత్రుడు! అపవిత్రుడని!" వారు కేకవేయవలసి ఉంటుంది! తమ యొద్దనుండి యితరులను దూరంగా ఉంచి, యితరులు మైలు పడకుండునట్లు చూడడానికి వారీపని చేయాలి.

కుష్ఠరోగులవలె, యూదాలోని భక్తిహీనమైన నాయకులు స్వదేశం లేనివారుగా చేయబడ్డారు. వారు వచ్చి ఏ దేశపు ప్రజల మధ్యను నివసించడానికి వారికి అనుమతి దొరకనట్టుంది. వింతగా, వారు యెహోవా దేవుని ప్రసన్నతనుండి తోలివేయబడ్డారు (16 వ.). వారు దేవుని ప్రసన్నతలో ఏకమై, యితరులను ఆయన సముఖానికి రానిచ్చే గొప్ప కార్యక్రమములో నిమఘ్నులై ఉండవలసినవారైయున్నారు. కాని అటు దేవునికి గాని యిటు నరునికి గాని వారితో ఏ సంబంధం లేకుండపోయింది. వారి నిజమైన రంగు బయటపడింది. వారి అబద్ధ సందేశం తప్పుడుదిగా రుజువైయ్యింది. వారు యికను చెప్పవలసినది మరి యింకేమి మిగులలేదు. ప్రజల మధ్య వారి గౌరవం పోయిందంటే ఆశ్చర్యపడనవసరం లేదు! ఏ జనులు పరిశుద్ధపరచబడినట్లు వారు సహాయపడవలెనో, ఆ జనులే వారి ప్రసన్నతను బట్టి అపవిత్రులయ్యేలా ఉన్నారు.

సువార్తికులకును, మత సంబంధమైన నాయకులకును ఎంతటి మేల్కొలుపు నిచ్చు పిలుపో!

> ఎదుటివానికి బోధించు నీవు నీకు నీవే బోధించుకొనవా? దొంగిలవద్దని ప్రకటించు నీవు దొంగిలెదవా? వ్యభిచరింపవద్దని చెప్పు నీవు వ్యభిచరించెదవా? విగ్రహములను అసహ్యించుకొను నీవు గుళ్లను దోచెదవా? ధర్మశాస్త్రమందు అతిశయించు నీవు ధర్మశాస్త్రమును మీరుటవలన దేవుని అవమానపరచెదవా? వ్రాయబడిన ప్రకారము మిమ్మునుబట్టియే గదా దేవుని నామము అన్యజనుల మధ్యను దూషింపబడుచున్నది? (రోమా 2:21-24).

ఈ దినాల్లో సువార్తికులు వ్యతిరేకతను (చవిచూస్తున్నారు) పొందుతున్నారు. చెడ్డవారిని బట్టి కొన్నిసార్లు మంచివారు కూడ తిరస్కారాన్ని ఎదుర్కొంటున్నారు. ఒకరికి మరొకరికి మధ్యగల వ్యత్యాసం లోకానికి తెలియదు. వారు సువార్తికులందరిని ఒకే గాట కట్టివేస్తారు. "సువార్తికులు నిజంగానే సమర్పణగలవారైతే, లోకాన్ని క్రీసునొద్దకు నడిపించవచ్చు"నని ఒక వ్యక్తి అన్నాడు.

సువార్తికులను సాతాను ఎరుగు. సువార్తికులు ఎన్నడు గుర్తించకుండనే, వారి వర్తమానం వ్యర్థమయ్యేలా వారిని ఎలా శోధించాలో ఆ కుయుక్తి మార్గాలు వానికి తెలుసు. నిజము, లోక విధానంలో విలువ అనేదానితో చిక్కుకొని, స్థానిక సంఘాలు పరస్పర మెప్పును పొందే సమాజాలకంటె కొంచెం మిన్నగా కన్పిస్తాయి. త్వరితగతిని సాగిపోయే వ్యాపారపు సమాజము సాధించిన ప్రమాణాలతో తులతూగాలని ఎదురు

చూస్తూ, సువార్తికులు, సంఘానికి "Chief Executive Officers"గా పని చేయాలని బోధింపబడవచ్చు.

సువార్తికులును, మతనాయకులును దేవుని సముఖంలో జీవించుతూ, ఆయన ప్రసన్నతయొక్క వెలుగులోనికి యితరులను (కొని తేవాలనే) ఆకర్షించాలనే ప్రయత్నంలో ఉన్నట్టయితే, వారు యిర్మీయావలె ప్రతిఘటనను ఎదుర్కోవచ్చు. ఆదివారపు ఉదయం ఒక గంటసేపు కూడికలో ఉండడంకంటె అధికంగా దేవుడు ఎక్కువ మందికి అవసరం లేనట్టుంది, – అది కూడ వారికి యిష్టమయ్యేలా చేయ అనుమతిస్తే. ఏదియెలాగున్నా, ప్రకటింపబడిన దేవుని వాక్యమును అంగీకరించి, అలా జీవించడానికి కొన్ని సమర్పణ గల ఆత్మలు కాచుకొని ఉంటాయి. అది ఎంత ఖరీదైనా, వారు దేవుని ప్రసన్నతతో నింపబడాలని కోరుకుంటారు.

అలాటి ప్రజలకు వాక్యము ప్రకటించి పోషింపబడేలా నడిపించు. దేవుని గూర్చి చాలినంత పొందలేనివారికి ప్రకటించి, సవాళ్ల ముందుకు నడిపించు.

## అపరిశుద్ధమైన స్నేహితుల సఖ్యము (4:17-19)

బబులోను సైన్యాలు యెరూషలేమును చుట్టుముట్టాయి. పట్టణంలోనుండి ఎవడు బయటికి వెళ్లడంగాని లోపలికి రావడంగాని అరికట్టబడింది. ఆహారపదార్థాల సరఫరా తగ్గిపోతుంది. నీటికి కరువు (ఎద్దడి) ఏర్పడింది. జనులు బలహీనులౌతున్నారు. వారిని విడిపించేదెవరు? ఐగుప్తువారికి ఒకే నిరీక్షణ ఉన్నట్టు వారు తీర్మానించుకున్నారు. ఫరో సైన్యం చివరిగా ఐగుప్తునుండి వచ్చేసరికి బబులోను సైన్యము వెనుకకు తగ్గింది. ఆ సమయంలో యెహోవా వాక్యము యిర్మీయాకు ప్రత్యక్షమయ్యింది:

> ఇశ్రాయేలు దేవుడగు యెహోవా ఆజ్ఞ ఇచ్చునదేమనగా – నాయొద్ద విచారించుడని నిన్ను నా యొద్దకు పంపిన యూదారాజుతో నీ వీలాగు చెప్పవలెను – మీకు సహాయము చేయుటకై బయలుదేరి వచ్చుచున్న ఫరోదండు తమ స్వదేశమైన ఐగుప్తులోనికి తిరిగి వెళ్లును. కల్దీయులు తిరిగి వచ్చి యీ పట్టణముమీద యుద్ధముచేసి దాని పట్టుకొని అగ్నిచేత కాల్చి వేయుదురు. యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు – కల్దీయులు నిశ్చయముగా మీయొద్దనుండి వెళ్లెదరనుకొని మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుడి, వారు వెళ్లనే వెళ్లరు. మీతో యుద్ధముచేయు కల్దీయుల దండు వారినందరిని మీరు హతముచేసి వారిలో గాయపడినవారిని మాత్రమే మిగిలించినను వారే తమ గుడారములలోనుండి వచ్చి యీ పట్టణమును అగ్నితో కాల్చివేయుదురు (యిర్మీయా 37:7-10).

ఐగుప్తు సైన్యము ఎక్కువసేపు ఉండలేదు. యిర్మీయా ప్రవచనము ఖచ్చితమైనది: ఐగుప్తీయులు వెళ్లగానే బబులోను సైన్యం తిరిగివచ్చింది.. మరలవచ్చి ఐగుప్తు సైన్యం తమ్మును రక్షించునని యూదయవారు దిజ్మండలమువైపు వ్యర్థంగానే తేరిచూచారు (17 వ.) తమ కన్నులు క్షీణించేవరకు వారు ఎదురుచూచారు గాని ఐగుప్తీయులు తిరిగి ఎన్నడూ రాలేదు.

అడవి కుక్క తనకాహారమగు జంతువును తరిమి పట్టుకొనినట్టు యూదావారు

తరిమి కొట్టబడ్డారు (18 వ.). శత్రువులు మీద పడతారనే భయంతో జనులు తమ సొంత పట్టణపు వీధులలోనే నడువలేకపోయారు. చివరికి, వారి నిరీక్షణ అంతరించింది. బబులోను అధిపతులు పట్టణములో ప్రవేశించి, మధ్య గుమ్మములో కూర్చుండడంతో వారి అంతం సమీపించిందని, వారి దినాలు లెక్కింపబడ్డాయని వారెరిగారు (యిర్మీయా 39:3). బలహీనత అధికమవ్వడంతోను త్వరలో వారు యుద్ధం చేయలేకపోతారని ఎరిగి, రాజు సైన్యము తప్పించుకొని పారిపోజూచింది. రాత్రివేళ సిద్కియాయు అతని అధిపతులును పట్టణపు గోడకు కన్నమువేసి బయటికి వెళ్లారు. “పక్షిరాజులకన్న వడిగల” బబులోను సైన్యం (19 వ.) వారిని తరిమి పట్టుకొంది. సిద్కియా కుమారులును అధిపతులును సంహరింపబడ్డారు; రాజైన సిద్కియా కన్నులు ఊడదీయబడ్డాయి (యిర్మీయా 39:4-7).

యూదాతో దీర్ఘకాలంలో కూటమిగానున్న ఐగుప్తువారికి విడుదల చేకూర్చలేక పోయింది. జనులు తమ్మును నిజముగా తప్పించగలవానిని మరచిపోయారు. దేవుడే చేయగల పనికి మరొకనిమీద ఆధారపడడం దేవుని సర్వాధిపత్యానికి అవమానం తెచ్చింది. దేవుడు తన ప్రజలను విడిపించువాడు. మనలను విడిపించడానికి లోకసంబంధమైన పొత్తుమీద ఆనుకొని, బాధనుండియు, మన తప్పిదములనుండియు పర్యవసానమునుండి తప్పింపబడడానికి ఆధారపడడం ఒకవిధమైన విగ్రహారాధనయైయుంది. అపరిశుద్ధమైన సహవాసము దేవుని రాజీ చేస్తుంది లేక ఆయనను సంపూర్తిగా విసర్జిస్తుంది. దేవుడు రాజీపడడు! ఆదరణకు, సహాయానికి మనం వేరు మార్గాలను వెదకుతుంటే, ఆయన వేచియుండడు.

ఐశ్వర్యము, సుఖము, ప్రఖ్యాతి అనేవాటిమీద ఆధారపడడం అలవరచుకొని, యివి మనకు సంతోషాన్ని తెస్తాయని, మన దోషారోపణను మరచిపోడానికి సహాయ పడతాయని, మన ఖాళీని లేక లేమిని అవి పూరిస్తాయని మనం ఆలోచిస్తూ ఉంటాం. మన పనిలోపడి మనలను మనమే మరచి, అది జీవిత సాధనను నెరవేర్చుతుందని, మనం కోరే శాంతిని అది యిస్తుందని ఆలోచిస్తాం. దేవుని హృదయానికి సన్నిహితంగా ఉండడమే అసలైన విడుదల.

## కృతజ్ఞతలేని మనోభావాలు (4:20-22)

20వ వచనంలో, రాజైన సిద్కియాను “మాకు నాసికారంధ్రముల ఊపిరివంటివాడు, యెహోవాచేత అభిషేకము నొందినవాడు” అని సూచించడమైనది. అతని నీడలో యూదా జనులు భద్రముగానున్నట్టు భావించారు. వారు దేవుని కాపుదలను గూర్చి తలంచినంతగా, సిద్కియా నాయకత్వం మీద వారికి నమ్మిక లేకపోవచ్చు. వారి రాజు దైవాభిషిక్తుడు అనే భావనతో దృష్టి ఉంచడం మాత్రమే గాక, వారు దేవునిచే ఏర్పరచబడిన ప్రజలు అనే తలంపు వారికి బలీయంగా ఉన్నట్టుంది! సిద్కియా బబులోనీయులచే ఏర్పరచబడిన సామంతరాజై ఉండినా, దేశముల మధ్య ప్రాముఖ్యమైన స్థానానికి పాత్రులైయున్నట్టు వారు తలంచారు.

జీవిత భద్రతకు, ఆదరణకు యితరులు మనకు పూటపడినట్టు ప్రజలు నమ్మనారం

ఖించినప్పుడు, వ్యక్తిగత బాధ్యత అనే భావనను వారు కోల్పోయారు. “నాకు యిమ్ము” అనే మనోభావం మన సొంత హక్కులకు తప్ప, ఎంతైనను దేని విషయములోనైనను అక్కరలేనివారమైనట్టుగా మిగిలిపోతాం. మనము దేనికి “హక్కు” కలిగియున్నామో దాన్ని అధికారపూర్వకంగా కోరుతూ, మన వెనుక తక్కిన “హక్కులను చెల్లాచెదురుగా” విడిచి పెడతాము.

ఈ సందర్భంలో, వారి విలాప సమయం ఆసన్నమౌతున్నందున, వారికి వీలైనప్పుడు ఆనందించుడని యిర్మీయా ఎదోమీయులకు తెలిపాడు (21 వ.). యెరూషలేము కూలిపోడంలో వారు పాల్గొన్నారు. వారేమైయున్నారో, అది బయలుపరచబడి, తమ అక్రమము నిమిత్తము దేవుని ఉగ్రతయను మద్యమును వారు త్రాగబోయే సమయం దగ్గరపడింది. కొల్లపెట్టు దేశముల “హక్కులను” వారు వెంటాడుతూ, యూదా ప్రజల హక్కులను ఎదోమీయులు నిర్లక్ష్యపెట్టారు. యూదా పతనమునుండి వారు మేలు పొందినందున, స్వయం ప్రాముఖ్యత తలంచక, న్యాయమైనదానికి వారు పాత్రులైయున్నట్టు భావించాలి. అంతములో ఎదోముకంటే యూదాకే ఎక్కువైన నిరీక్షణ ఉంటుంది. “సీయోను కుమార్తె” యొక్క శిక్ష సంపూర్ణమయ్యింది, తాను తిరిగి చెరలోనికి వెళ్లదు (22 వ.). ఏదియెలాగున్నా, ఏశావు సంతానమైన – ఎదోము – మరెన్నటికి ఉండకుండ సంపూర్తిగా శిక్షింపబడుతుంది (యిర్మీయా 49:10).

మనం దేనికిని హక్కుదార్లము కాము. మన ఆశీర్వాదములు దేవునినుండి వస్తాయి: మన కష్టకాలములు కొన్నిసార్లు మన సొంత పతనాలనుండి వస్తాయి. నిజంగా దీవించబడేవారు బాధ్యతను అంగీకరించి, దేవునియందు నమ్మికయుంచి, ప్రతి విషయంలో దేవునికి మహిమనిచ్చేవారు.

## సందేశమేమి?

దురద చెవులకు అనుకూలమైన బోధకు చెవియొగ్గడం ఆత్మ సంబంధంగా సర్వ నాశనానికి నిశ్చయమైన బాట (2 తిమోతి 4:3, 4). దృఢనమ్మకాలను రాజీచేసే అపరిశుద్ధమైన సంబంధాలకు వ్యతిరేకముగా మాట్లాడని సువార్తికులు ఎల్లప్పుడు ఉన్నారు. నాశనానికి వెళ్లే మార్గంలో (మత్తయి 7:13, 14) భక్తిహీనులైన మత నాయకులు, దుష్ట సాంగత్యాలు, స్వయం సంతుష్టితో కూడిన స్వభావాలు, మనకు ఎదురుపడతాయి. ఈ అపాయాల్లో నీవు దేన్ని ప్రేమించినా, వాటినుండి నీవు తొలిగి, “విశ్వాసమునకు కర్తయు దాని కొనసాగించువాడునైన యేసు పైనే” నమ్మికయుంచు (హెబ్రీ. 12:1, 2).

నీవు ఈలాటి నాయకుడవుగా గాని, లేక సువార్తికుడవుగా గాని ఉండ శోధింప బడినట్టయితే, దేవునివైపు తిరిగి ఆయన చెప్పేదానిని ఆలకించడానికి యిదే సమయం.